కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా మనోహర్


బొడ్డు మనోహర్

కవాడిగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా బొడ్డు మనోహర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కవాడిగూడలో విలేకరులతో మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను డివిజన్‌లో గడప గడపకీ తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.


ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆయుత చండీహోమం

భక్తి శ్రద్ధలతో చండీహోమం

కవాడిగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కామాఖ్యామృత శోధన సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో 1008 హోమకుండములతో ఆయుత చండీహోమం అత్యంత భక్తి శ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. ఈ యాగానికి నగర వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమృతానందనాథ సరస్వతి శిష్యురాలైన వేణుశామ నిర్వహణలో చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1008 హోమకుండములతో హోమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కామాఖ్యామృత శోధన నిర్వాహకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.


అరవింద్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ధ్యేయం

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్ తెలిపారు. అరవింద్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎంపికైన నేపథ్యంలో ఆయనను సోమవారం టీజేఎస్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగ శ్రీనివాస్‌యాదవ్ సన్మానించి అభినందించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నీల శ్రీనివాస్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న వినయ్‌కుమార్, ఉమేష్

కనులపండువగా అయ్యప్ప మహాపడిపూజ

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ సబర్మతినగర్ బస్తీలో రవీందర్‌గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ కనులపండువగా నిర్వహించారు. దీక్షచేపట్టిన స్వాములు పెద్దఎత్తున పూజల్లో పాల్గొన్నారు. బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ ఓబీసీ మోర్చా ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెతుకు ఉమేష్, డి.కుమార్, వెంకటేష్ గురుస్వామి, భారత్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

'జానకీదేవి యాత్రలు' పాఠకులకు విజ్ఞాన సమాచారం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వంశీ రామరాజు

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వరంగల్, ఖమ్మం జిల్లా జీళ్ల చెరువు నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, క్షేత్రాల విశేషాలు షమీర్ జానకీదేవి తన 'మేము మా యాత్రలు' సంపుటిలో దర్శనీయం చేశారని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. చిక్కడపల్లిలోని సిల్వర్ ఓక్ ధామంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వనం సంజీవరావు, ఆకెళ్ల శేషకుమార్, ప్రచురణకర్త జ్యోతి వలభోజుల పాల్గొన్నారు.

వాటర్‌బోర్డ్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వాటర్‌వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. త్వరలో జరగనున్న జలమండలి ఉద్యోగ, కార్మిక గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో రాజిరెడ్డి ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని తెలంగాణ కార్మిక కమిషనరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా రాజిరెడ్డి తన నామినేషన్ పత్రాలను జంటనగరాల సంయుక్త కార్మిక కమిషనర్ సునీతాగోపాల్‌దాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి జలమండలి ఉద్యోగి, కార్మికుల మద్దతుతో విజయం సాధిస్తానని చెప్పారు. యూనియన్ ముఖ్యనాయకులు సతీష్‌కుమార్, జహంగీర్ పాల్గొన్నారు.


కవులు, కళాకారులను సన్మానించిన వైఎస్ఆర్ మూర్తి తదితరులు

దేశంలో అవినీతిని అంతం చేద్దాం

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో పెచ్చుమీరిపోతున్న అవినీతిని అంతం చేద్దామని వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చిక్కడపల్లిలోని ఈ సంస్థల కార్యాలయంలో అవినీతిని తరిమేద్దాం శీర్షికతో కవిసమ్మేళనం, నృత్యకళా ప్రదర్శనలు నిర్వహించారు. బహుమతులు అందజేసిన అనంతరం మూర్తి మాట్లాడుతూ ఇప్పటికైనా భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలన్నారు. సుమిత్ర, కోవెల, జనార్ధనరావు, రేవతి, ఉదయలక్ష్మి, సుబ్బలక్ష్మి, మంజుల, సుభద్రదేవి, కామేశ్వరి, శ్రావ్య, మృదుల, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధనుంజయనాయక్‌కు హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ అవార్డు


ధనుంజయనాయక్

బర్కత్‌పుర, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): హక్కులు, చట్టాలపై ప్రజల అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం ధనుంజయ నాయక్ హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ అవార్డు 2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం బర్కత్‌పురలోని కౌన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ ధనుంజయనాయక్ ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు నిరుపేద హక్కుల పట్ల ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉచితంగా సేవలు అందించారని ఆయన చెప్పారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రెడ్డి కళాశాలలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

సమగ్ర ఇంటింటి సర్వే అంతంత మాత్రమే

● పూర్తి కాకుండానే ముగించిన ఎన్యూమరేటర్లు ● ఆందోళన చెందుతున్న స్థానికులు


ముషీరాబాద్‌లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (ఫైల్)

ముషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే ముషీరాబాద్ డివిజన్‌లో అంతంతమాత్రంగానే కొనసాగింది. నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో ప్రతీ ఇంటికి వెళ్లకుండానే సర్వేను ముగించారు. దీంతో సర్వే కోసం ఎన్యూమరేటర్ల తమ ఇంటికి రాకపోవడంతో కొంత మంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నవంబరు 10న ప్రారంభించిన ఈసర్వే నెలఖారకు వరకు నిర్వహించినప్పటికీ పూర్తిగా ఇంటింటి సర్వే జరగలేదు. మరో ఐదు రోజులు ఎన్యూమరేటర్లు తమ టార్గెట్ పూర్తి చేసేందుకు విధులు నిర్వహించినప్పటికీ అన్ని ఇళ్లకు వెళ్లకపోవడంతో సర్వే అంతంత మాత్రంగానే జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 60 వేలా 262 నివాసాలు ఉండగా 588 మంది ఎన్యూమరేటర్లు సర్వేలో పాల్గొని సమాచారాన్ని సేకరించారు. కానీ పూర్తిగా సర్వే నిర్వహించకపోవడంతో ప్రజలు తమ ఇంటికి రాలేదంటే తమ ఇంటికి రాలేదని పేర్కొంటున్నారు. సర్వే పూర్తిగాని వారి కోసం నియోజకవర్గంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంటి నెంబర్ 1-7-925/1 రాంనగర్ అల్లం చాయ్ టీ దుకాణం సమీపంలోని వీధి, 1-9-34 లక్ష్మమ్మ పార్కు వీధిలో స్టిక్కర్లు అంటించినప్పటికీ సమాచార సేకరణ కోసం తమ ఇంటికి రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సర్వే పూర్తికాకున్నా.. ఆన్‌లైన్ నమోదు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తిగా జరగనప్పటికీ ముషీరాబాద్‌లో ఆన్‌లైన్ ప్రక్రియ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కొనసాగిస్తున్నారు. ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్ వార్డు కార్యాలయంలో ఆన్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డేటా ఎంట్రీలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్వే చేయించుకొని కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. తమ వద్ద వివరాలు సేకరించలేదని తాము సర్వే వివరాలు ఎవరికి చెప్పాలని ప్రశ్నిస్తున్నారు.

మా ఇంటికి రాలేదు



సర్వే కోసం ఎన్యూమరేటర్లు మా ఇంటికి రాలేదు. ఇంటికి స్టిక్కర్ అంటించినప్పటికీ సర్వే కోసం ఇంత వరకూ ఎవరూ రాలేదు. పక్కవీధిలో వచ్చి మా వీధికి రాలేదు. మేము వివరాలు ఎవరికి ఇవ్వాలి.

- మణమ్మ, రాంనగర్ నివాసి

అందరి వివరాలు తీసుకుంటాం

సర్వే పూర్తికాని వారి వివరాలు సైతం తప్పనిసరి తీసుకుంటాం. ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఇప్పటి వరకు సర్వే కానివారు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే వెంటనే వారి ఇంటికి ఎన్యూమరేటర్లను పంపించి సర్వే చేయిస్తాం. ప్రస్తుతం ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోంది

- ఖాదర్‌మొహినొద్దీన్, డీఎంసీ, జీహెచ్ఎంసీ


స్నాతకోత్సవంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రొఫెసర్ విజయలక్ష్మి

సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే బాధ్యత విద్యార్థులదే

రాంనగర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని మంచిమార్గంలో నడిపించే బాధ్యత విద్యార్థులపై ఉందని ఓయూ లా డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అన్నారు. విద్యార్థులు పట్టాలు పొందడమే కాదు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని ఆమె అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ లా కళాశాలలో స్నాతకోత్సవం నిర్వహించారు. ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయ అకాడమీ విశ్రాంత డైరెక్టర్ ఎం రాజేందర్, కళాశాల డైరెక్టర్ ప్రొ.విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.


విజేతలతో వివేక్

క్రీడలతో మానసికోల్లాసం

అంబర్‌పేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో సోమవారం అంబర్‌పేటలోని వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తుల మధ్య సంబంధాలు ఏర్పడతాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా క్రికెట్ పోటీలో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గవర్నర్‌ను సత్కరిస్తున్న రాజస్థానీ జాగృతి సమితి ప్రతినిధులు

రతన్ పురస్కారాల ప్రదానోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం

బర్కత్‌పుర, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్ జాగృతి సమితి ఆధ్వర్యంలో 2025 జనవరిలో నిర్వహించనున్న రాజస్థాని మార్వాడీ సమాజ్ రతన్ పురస్కారాలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించినట్లు సమితి చైర్మన్ శ్రీనివాస్ సోమాని, ప్రతినిధులు మహేష్ అగర్వాల్, ప్రేమ్‌చంద్ మునోద్, సంజయ్‌రాఠీ, రమేష్ మోదానీ, మనీష్ సోమానిలు తెలిపారు. సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానపత్రం అందజేసి శాలువాతో సత్కరించినట్లు వారు చెప్పారు. గత యాభై ఏళ్లుగా రాజస్థానీ సమాజానికి సేవలు అందిస్తున్న ప్రముఖులకు రాజస్థానీ మార్వాడీ సమాజరత్న పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

సోనియాగాంధీతోనే తెలంగాణ ఏర్పాటు


ముషీరాబాద్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్ తదితరులు

కవాడిగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు స్ఫూర్తిదాత సోనియాగాంధీ అని కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్‌కుమార్‌యాదవ్ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇందిరాపార్కు చౌరస్తాలో కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

టీ పీసీసీ డాసెల్ చైర్మన్ ఆధ్వర్యంలో..

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ ఎ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 1400 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు డాక్టర్ ఎసుధాకర్ యాదవ్ తెలిపారు.

గోల్నాకలో..

గోల్నాక: డివిజన్‌లో సోనియాగాంధీ పుట్టినరోజును నాయకులు నా యకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఫరీద్, పార్టీ నాయకులు తిరునగర్ రఘురాం పలువురు నాయకులు పాల్గొన్నారు.

సోనియాతోనే తెలంగాణ

ముషీరాబాద్: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు డి.వెంకటేష్, లింగాల శ్రీకాంత్ గౌడ్, లింగంగుప్తా పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

ముషీరాబాద్: ప్రభు త్వం పేదల పక్షపాతి అని, అన్ని వర్గాల సంక్షేమానికి అంకిత భావంతో పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ సయ్యద్ మొహినొద్దీన్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సయ్యద్ హొహినొద్దీన్ ఆధ్వర్యంలో పేదలకు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తాయి

చిక్కడపల్లి: సేవా కార్యక్రమాలు మానసిక సంతృప్తినిస్తాయని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా సెక్రటరీ జనరల్ బంటారం యాదగిరిగౌడ్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం గాంధీనగర్ డివిజన్ వివేక్‌నగర్ స్లమ్‌లో మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు అభిషేక్ కెన్నడీ, కెనడీరాజు, గుర్రం శంకర్, హఫీజ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


గాంధీనగర్ డివిజన్ వివేక్‌నగర్ స్లమ్‌లో మహిళలకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ మహంకాళి జిల్లా సెక్రటరీ బంటారం యాదగిరిగౌడ్


గోల్నాక డివిజన్‌లో కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న డివిజన్ అధ్యక్షుడు ఫరీద్, తిరునగర్ రఘురాం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు


ఇందిరాపార్కు చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్‌కుమార్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్, వీడీ కృష్ణ తదితరులు

తాగునీటి పైప్‌లైన్ల ఆధునికీకరణ

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్ తదితరులు

బర్కత్‌పుర, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మునిసిపిల్ డివిజన్‌లలో జనాభాకు అనుగుణంగా తాగునీటి పైప్‌లైన్లను ఆధునికీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని పూర్తిగా నివారించడానికి ముందస్తు ప్రణాళికాగా వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామకృష్ణ ఆసుపత్రి పక్కనుంచి పన్నాలాల్ బిల్డింగ్ వరకు రూ.12 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ కన్నె ఉమాదేవితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలం క్రితం ఏర్పాటు చేసిన మంచినీటి పైప్‌లైన్లు నేటి పెరిగిన జనాభాకు సరిపోవడం లేదని వాటిని పూర్తిగా ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ భావన, మేనేజర్ వెంకటేష్‌యాదవ్, బీఆర్ఎస్ నేతలు బద్దుల ఓంప్రకాష్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సునిల్ బిడ్లాన్, బబ్లూ, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, సుభాష్‌పటేల్, బల్వీర్, అజారీ బాబు, బీంరాజ్, ఆర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ కార్పొరేషన్ పాలకవర్గాన్ని నియమించాలి


మాట్లాడుతున్న చిక్కా దేవదాస్

రాంనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీ కార్పొరేషన్ పాలకవర్గాన్ని నియమించి 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులను పూర్తిగా విస్మరించిందని ప్రస్తుత ప్రభుత్వం చేనేత కు 30 కోట్ల రుణమాఫీతో పాటు 290 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడి చత్రపతి, చేనేత నాయకులు పద్మశ్రీ అంజయ్య, చెరుకు స్వామి, ధనుంజయ, సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చిక్కాదేవదాస్‌ను ఏడి చక్రవర్తి చేనేత కండువాతో ఘనంగా సత్కరించారు.

టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్న నేతలు


సాయిబాబా సమక్షంలో టీడీపీలో చేరుతున్న ముషీరాబాద్ నియోజకవర్గం నేత శేఖర్ గంగపుత్ర

రాంనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి సాయిబాబా తెలిపారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన శేఖర్ గంగపుత్ర తన అనుచరులతో పార్టీ నగర కార్యాలయంలో టీడీపీ చేరారు. అతనికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. ఏపీ సీఎం గ్రేటర్ హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధిని చూసి చాలా మంది పార్టీలో చేరడానికి ముందుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పి.బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ వి హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ కేక్‌కట్‌ను చేసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య పాల్గొన్నారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి

బాకారంలో బోనాలు

రాంనగర్: బాకారంలో బొడ్రాయి పండగ ఆరో వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాకారం ధర్మచరణ సమితి అధ్యక్షుడు పాశం అనిల్ కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో అమ్మవారికి బస్తీవాసులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


సూరిబాబు, లక్ష్మీరంగాచార్యకు పురస్కారం బహూకరిస్తున్న అతిథులు

ఆకాశవాణిలో లలితగీతాలకు విశిష్టత కల్పించిన పాలగుమ్మి

చిక్కడపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): లలిత గీతాలకు ఆకాశవాణిలో ఎందరో మహానుభావులు ప్రాచుర్యం కల్పిస్తే పాలగుమ్మి విశ్వనాథం విశిష్టత కల్పించారని విశ్రాంత ఐఏఎస్ అధికారి డా.కేవీ రమణాచారి అన్నారు. పాలగుమ్మి మధుర పాటల గుమ్మపాలు అని అభివర్ణించారు. మోహన్ మెలోడీస్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత కళాకారుడు పాలగుమ్మి విశ్వనాథం జయంతి కార్యక్రమాన్ని త్యాగరాయ గానసభలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమణాచారి ఈ సందర్భంగా లలిత సంగీత గాయకులు, గురువులు మల్లాది సూరిబాబు, రామలక్ష్మి రంగాచార్యలకు పాలగుమ్మి స్మారక పురస్కారం బహూకరించి మాట్లాడారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ పురస్కారగ్రహీతలు రామలక్ష్మి, సూరిబాబు స్వర గంగా ప్రవాహంలో గాన శిరోమణులని ప్రశంసించారు. ఆకాశవాణి లలితగీతాల పుట్టినిల్లు అని అన్నారు.

రంగానగర్ యువజన సేవా సంఘం రద్దు

ముషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రంగానగర్ యువజన సేవా సంఘం ప్రస్తుత కమిటీ కాలపరిమితి ముగిసినందున కమిటీని రద్దు చేసినట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి పానుగంటి మహేష్‌కుమార్ తెలిపారు. రంగానగర్‌లో సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతన కమిటీని త్వరలో ఎన్నుకుంటామని తెలిపారు. వై.మల్లేష్, శంకర్, పెంటయ్య, పరుశురాం, ముప్పిడి నర్సింగ్‌రావు, రవికుమార్‌లు నియమించడం జరిగిందని పేర్కొన్నారు.